

# ఇంగ్లీష్‌పై ప్రావీణ్యం పెంచుకోవాలి

- ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా
- వేసవి సెలవుల్లో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు..


ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

బుధవారం | 26 మార్చి 2025 | 10 పేజీలు


నీటి కోసం వ్యవసాయ బావి వద్ద భగీరథ యత్నం..



రూ.కోట్లు ఖర్చు చేసినా అందని తాగునీరు..

# 'జల' ఘోష

- ఎండుతున్న పల్లెగొంతు..
- నీటి కోసం మైళ్ల దూరం నడక
- మేజర్ మండలాల్లో మంచినీటి కొరత
- భూమిలోకి కురుకుపోయిన బోర్లు..
- భగభగలకు మోడువారుతున్న అడవులు
- ఎండవేడిమికి తల్లడిల్లుతున్న జనం
- ఊరూరా తీవ్రమైన మంచినీటి ఎద్దటి
- 'భగీరథ' నీటి కోసం ఎదురుచూపులు
- చుట్టుముడుతున్న వ్యాధులు..
- చోద్యం చూస్తున్న అధికారయంత్రాంగం

అధికారులూ.. మేల్కోండి..!

8లో

"అడవుల జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.. సూర్యప్రతాపానికి అడవుల జిల్లాలో ప్రజలు తల్లడిల్లిపోతున్నారు.. ఎండల దాటికి అడవులు మోడువారుతున్నాయి. దీంతో వన్యప్రాణులు విలవిలాడుతున్నాయి.. మరో పక్క తడారి పల్లెగొంతులు చుక్కనీటి కోసం నానా తంటాలు పడుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. పాలకులు ఎందరు మారినా పరిస్థితిలో మార్పు రావడం లేదు. మంచినీటి పథకాల కోసం ఎన్ని కోట్లు వెచ్చించినా సామాన్యుడికి గుక్కెడు నీళ్లు అందడం లేదు. మరో పక్క మండుతున్న ఎండల కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకీ అడుగంటిపోతున్నాయి.. తాగునీటి బోర్లలో నీరు ఇంకిపోతోంది.. ఈ గండం నుంచి ప్రజలను గట్టెక్కించడానికి ప్రభుత్వం రూ.కోట్లు కుమ్మరిస్తోంది... అయినా ఆ నిధులు సద్వినియోగం కాకపోవడంతో సామాన్య జనానికి జలఘోష తప్పడం లేదు.. జనానికి గుక్కెడు మంచినీరు దొరకడం గగనమవుతుంది. ప్రభుత్వం తాగునీటి సరఫరా కోసం వెచ్చిస్తున్న కోట్లాది రూపాయలు సద్వినియోగం కావడం లేదు.. దీంతో సామాన్య ప్రజలు నీటిని కూడా కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది."

-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



చెలిమెల నీరే శరణ్యం..



3

# పట్టు రైతులకు చేయూత

- రైతులు పట్టు వస్త్రాలపై దృష్టిసారించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- చెన్నూర్ మండల కేంద్రంలోని దసలి పట్టుగూళ్లలో గిడ్డంగిని ప్రారంభించిన కలెక్టర్

పట్టు పరిశ్రమ రైతులకు ఎంతో చేయూతనందిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రైతుల ప్రయోజనం కోసం ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రాంచీలోని సీఎస్బీ, సీటీఆర్టీఐ సహకారంతో టాసర్ రేషం కృషి మేళా నిర్వహించినట్టు, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం చెన్నూర్ మండల కేంద్రంలో దసలి పట్టుగూళ్ల నిల్వ గిడ్డంగిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కొరకు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డీఎంఎఫ్టీ నిధుల కింద పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో దసలి పట్టుగూళ్ల నిల్వ గిడ్డంగి) ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు పట్టు వస్త్రాలపై కూడా దృష్టి సారించాలని ఆయన అన్నారు.

గంజాయి నియంత్రణకు

## ప్రత్యేక నిఘా

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా

గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచి పూర్తిగా నిషేధించేందుకు చర్యలు చేపట్టాలని రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నెల వారి కేసులకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. 10లో




# అభివృద్ధి పథంలో నార్నూర్

2



- మండలంలో పర్యటించిన కేంద్ర బృందం
- నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంపై కేంద్ర బృందం ప్రశంస..
- విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమశాఖ, ఐకేపీ, కేంద్ర పథకాలపై ఆరా
- పలు గ్రామాల్లో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్న బృందం సభ్యులు..

నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో భాగంగా పీఎం అవార్డు-2024కు ఎంపికైన నార్నూర్ మండలం అభివృద్ధిలో భేష్‌గా ఉందని కేంద్రం బృందం ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు డైరెక్టర్ మృత్యుంజయ ఝా, డిప్యూటీ సెక్రెటరీ శుభోద్ కుమార్ మండలంలో మంగళవారం పర్యటించారు. జిల్లా కేంద్రానికి చేరుకున్న వారికి కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో స్వాగతం పలికారు. ఉదయం జామ్ గ్రామస్తులు వీరికి ఆదివాసీ సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. మాతా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతల కోసం చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.



అమెరికాలో అరుదైన ఘనత సాధించిన

## మంచిర్యాల జిల్లా విద్యార్థిని

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన మాధవరపు యశిక ప్రతిష్టాత్మకమైన యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్ (యూఎస్ఎం ఎల్ఎస్ఈ)లో అరుదైన ఘనత సాధించింది. రెండు విడతలుగా జరిగిన పరీక్షల్లో ఫ్యామిలీ మెడిసిన్‌లో సీటు సంపాదించింది. మూడేళ్ల తర్వాత వచ్చే పీజీ పట్టాతో ప్రపంచంలోని ఏ దేశంలోనైనా వైద్యసేవలు అందించేలా అవకాశాన్ని అందిపుచ్చుకుంది. వివరాలు 10లో



# అభివృద్ధి పథంలో నార్నూర్

- మండలంలో పర్యటించిన కేంద్ర బృందం
- నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంపై ప్రశంస
- విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమశాఖ, ఐకేపీ, కేంద్ర పథకాలపై ఆరాసిన బృందం సభ్యులు
- మౌలిక వసతులను అడిగి తెలుసుకున్న బృందం
- కలెక్టర్, ఐటీడీఏ పీఓకు అభినందనలు..



**నార్నూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో భాగంగా పీఎం అవార్డు-2024కు ఎంపికైన నార్నూర్ మండలం అభివృద్ధిలో భేష్ ఉందని కేంద్రం బృందం ప్రతినిధులు అన్నారు. ఈ మేరకు డైరెక్టర్ మృత్యుంజయ ఝా, డిప్యూటీ సెక్రెటరీ శుభోద్ కుమార్ మండలంలో మంగళవారం పర్యటించారు. ముందుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న వారికి కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా స్వాగతం పలికారు. ఉదయం 10.30 గంటలకు జామ్ గ్రామానికి చేరుకున్నారు. వీరికి ఆదివాసీ సంప్రదాయ పద్ధతిన గ్రామస్తులు స్వాగతం పలికారు. తొలుత అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మాతా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బరువు తక్కువ ఉన్న పిల్లల ఆరోగ్యానికి తీసుకుంటున్న చర్యలపై ఆరాతీశారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా అందజేస్తున్న పోషకాహార వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలామృతం, గుడ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నట్లు అంగన్వాడీ టీచర్లు పేర్కొన్నారు. అలాగే రక్తహీనత బాధితులను గుర్తించి ఉట్నూర్ ఎన్ఆర్సీ లేదా ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. అదే గ్రామంలో ఉన్న బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఐటీడీఏ ద్వారా గిరిజన విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు పీవో వివరించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. రక్తహీనత నివారణకు మొవాహా లడ్డూలను అందజేస్తున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి సబ్సెంటర్ భవన్, ఎంపీపీఎస్‌ను సందర్శించారు. విద్యాబోధన అమలుతీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఎంఈవో అనిత వివరించారు. అనంతరం తాడిహత్నూర్ సమీపంలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్ పాంలను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందుతుందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. పీఎం కిసాన్ పథకం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎస్ఏహెచ్ఐ మహిళా సంఘాల ఆర్థిక స్వావలంభన కోసం అందిస్తున్న పథకా లను పరిశీలించారు. ఇప్పటి వరకు గ్రామంలో ఎన్ని యూనిట్లు మంజూరు చేశారు.. వాటి వినియోగం ఎలా ఉంది.. తదితర వివరాలను గ్రూపు సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారు తయారు చేసిన వెదురు బొమ్మలను పరి శీలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు, రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. సబ్సెంటర్‌లో కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతీ కాన్పు ప్రభుత్వ ఆస్పత్రిలో అయ్యేలా 102, 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకుంటున్నామని డీఎంహెచ్ఓ నరేందర్ వివరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వారు సమావేశమయ్యారు. నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా టాప్ 30 లో రెండో స్థానంలో నార్నూర్ మండలం ఎంపికై పొందని తెలిపారు. ఇందులో భాగంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పని తీరు బాగుందని ప్రశంసించారు. వారి వెంట ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఆర్డీవో రాథోడ్ రవీందర్, జెడ్పీ సీఈవో జితేందర్రెడ్డి, డీఈవో ప్రణీత, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి మిల్కా, డిప్యూటి సీఈవో రాథోడ్ రాజేశ్వర్, ఐటీడీఏ డీడీ అంబాజీ జాదవ్, ఐటీడీఏ ఈఈ తానాజీ జాదవ్, డివిజన్, అధికారులు పాల్గొన్నారు.




### కేంద్ర బృందానికి ఘన స్వాగతం...

నీతి ఆయోగ్ కింద ఎంపికైన నార్నూర్ మండలంలో పర్యటించేందుకు గాను జిల్లాకు మంగళవారం విచ్చేసిన కేంద్ర బృందం ప్రతినిధులను కలెక్టర్ రాజర్షి షా మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని పెన్‌గంగ గెస్ట్ హౌస్‌లో కలసి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా వారికి జిల్లాకు సంబంధించిన స్థితిగతులను వారికి వివరించారు.












## ఒకే దేశం.. ఒకే ఓటు




**వేమనపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

పాలన సౌలభ్యం కోసమే వన్ నేషన్, వన్ ఎలక్షన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్రెడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అనే భా వన రాజకీయ, ఆర్థిక పరిపాలన సామర్థ్యాన్ని పెంపొదిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఒకేసా రి లోక్సభ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్వహించడం ద్వారా సమర్ధవంతమైన పాలనను అందించవచ్చని తెలిపారు. అధికార యంత్రాంగానికి కూడా సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముల్కలపేట, నాగారాం, వేమనపల్లికి చెందిన పలువురు బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వెంకటేశ్,శ్రీకాంత్, మొహిద్‌ఖాన్, మధునయ్య, చరణ్‌రాజ్ పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాల బకాయిలు వసూలు చేయాలి






**నిర్మల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారీగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి

**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంగా అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. బి.సి., ఈ. బి.సి. / ఈ.డబ్ల్యు. ఎస్. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించేందుకు ప్రణాళిక ఆమోదించడం జరిగిందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ వైబ్‌సెట్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని, అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరాలు https://tgobmms.cgg.gov.in వెబ్‌సెట్‌లో పొందుపర్చడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## ఏజెన్సీ అభివృద్ధికి సహకరించండి

**నార్నూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలో మంగళవారం కేంద్ర నీతి ఆయోగ్ ఆకాంక్ష బృందం పర్యటించడంతో వారిని పలువురు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెనుకబడిన ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, సాంఘిక సంక్షేమ, మైనారిటీ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలనీ వినతి పత్రాన్ని అందజేశారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**నిర్మల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను అందజేశారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చున్నారు. ఏఎస్పీ రాజేష్ మీనా, పోలీసులు పాల్గొన్నారు.

# పట్టు రైతుకు చేయూత

## రైతులు పట్టు ఉత్పత్తిపై దృష్టి సారించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

పట్టు పరిశ్రమ రైతులకు ఎంతో చేయూత అందిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రైతుల ప్రయోజనం కోసం ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రాంచీలోని సీఎస్బీ, సీటీఆర్టీఐ సహకారంతో టాసర్ రేషం కృషి మేళా నిర్వహించినట్టు, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని దసలి పట్టుగూళ్ల నిల్వ భవనం (గిడ్డంగి)ని ప్రారంభించారు. అనంతరం మోడల్ కొకూన్ మార్కెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జార్కండ్‌లోని రాంచీలో గల సీటీఆర్, టీఐ సంచాలకులు డాక్టర్ బాలాజీ చౌదరి, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో గల బీటీఎస్ఎస్ఓ సంచాలకులు డాక్టర్ సెల్వకుమార్, జిల్లా ఉద్యానవన, పట్టు శాఖ సంయుక్త సంచాలకులు ఎం. లత, వరంగల్ జిల్లా సంయుక్త సంచాలకులు జి. అనసూయలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కొరకు 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డీఎంఎఫ్టీ నిధుల కింద పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో దసలి పట్టుగూళ్ల నిల్వ భవనం (గిడ్డంగి)ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రైతు శ్రేయస్సులో భాగంగా టాసర్ రేషం కృషి మేళా కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. టాసర్ పట్టు సాధన చేసే రైతులను ప్రోత్సహిస్తూ పట్టు నూలు తయారీ, ఫ్యాబిక్ తయారీ అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించవచ్చని అన్నారు. ప్రభుత్వం నుండి సాధ్యమైన అన్ని సహాయాలను అందించడం జరుగుతుందన్నారు. టాసర్ హెూస్ట్ ప్లాంట్ కోసం పోడు భూములు, అటవీ భూములను ఉపయోగించుకోవాలని తెలిపారు. సెరికల్చర్, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారం, టాసర్, వెదురు సాగు అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యకలాపాలను సమర్థవంతంగా చేపట్టేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో టాసర్, ముడి పట్టు ఉత్పత్తిలో గత దశాబ్ద కాలంగా సైంటిస్ట్ డిఎం.వీ.కే. భగవానులు నేతృత్వంలోని బీఎస్ఎంటీసీ చెన్నూర్ అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని టాసర్ సెరికల్చర్ ప్రాక్టీస్ చేసే రాష్ట్రాలలో ఈ విత్తనానికి మంచి డిమాండ్ ఉందన్నారు, అస్తిత్వ మహిళా సమితి సహకారంతో స్వయం సహాయక సంఘాల ద్వారా కార్యకలాపాలను ప్రారంభించాలని తెలిపారు. టాసర్ సిల్క్ రీలింగ్ యంత్రాలతో పాటు ప్రత్యక్షంగా యంత్ర పనితీరును ప్రదర్శించారు. అనంతరం కోకన్ ఉత్పత్తి, టాసర్ గుడ్డు ఉత్పత్తిలో ఉత్తమ రైతులతో పాటు అధికారులు, త్వరలో పదవీ విరమణ పొందనున్న సెంట్రల్ సిల్క్ బోర్డ్ చెన్నూర్ ఎంవీకే భగవానులును సత్కరించి, ధృవపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సెరికల్చర్ ఎ.డి. రాథోడ్ పార్వతి, ఆర్ఎస్ ఆర్ఎస్ రాఘవేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

## మార్వాడీ బ్రాహ్మణ సమాజ్

# మహిళల శోభాయాత్ర



**ఆదిలాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో మంగళవారం మార్వాడీ బ్రాహ్మణ సమాజ్ వారు గంగోర్ (బొడ్డెమ్మ) శోభ యాత్రను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక పరశురాం భవన్ నుంచి మహిళలు భారీ సంఖ్యలో ఊరేగింపుగా వెళ్లారు. హోళీ పండుగ అయిన 2వ రోజు నుంచి 16 రోజుల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఈనెల 31న ముగుస్తుందని వారు వెల్లడించారు. మార్వాడీ బ్రాహ్మణ సమాజ్ మహిళా అధ్యక్షురాలు స్వీటీ జోషి, హమా డోక్వాల్, సరిత, శీతల్, మమత ఉన్నారు.

# ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలి

## పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మార్చి 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యంపై పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పెయింటింగ్‌తో సహా అన్ని పనులను పూర్తి చేయాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సు, ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు, లే-అవుట్ల అనుమతులు, పారిశుద్ధ్యం, కూరగాయల యార్కెట్, విద్యుత్ చార్జీలు, తైబజార్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇతర అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలకు అన్ని మార్గాలలో ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. - 2020 పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు





ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్. పరిధిలో చేపట్టిన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సరైన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక రుణ లక్ష్యాల సాధనకు

# సమన్వయంతో కృషి చేయాలి

## బ్యాంకర్లతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. డెబోజిత్ బౌరా, నాబార్డ్ డి. డి.ఎం. అబ్దుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. మురళీ మోహన్ రావు, టి.జి.బి. ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్‌లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్-2024 వరకు పంట రుణం క్రింద 1295 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1980 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 460 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 280 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 20 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 2522 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 18 వేల 374 మందికి 156 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 5 వేల 672 స్వయం సహాయక సంఘాలకు గాను 575 కోట్ల రూపాయలు, వ్యవసాయ ధీర్ఘకాలిక రుణాలు 320 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 43 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ పథకం క్రింద 3 లక్షల 34 వేల 52 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 379 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 97 వేల 781 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 70 మందికి లబ్ది చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 181 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం మంజూరైందని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో తక్కువ శాతం వడ్డీతో రుణం మంజూరు చేయడం జరుగుతుందని, అర్హత, అనుభవం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని, పథకం ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మద్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దాబా(బి)వాసికి ఇండియన్ నేవిలో దక్కిన చోటు

**ఇచ్చోడ, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండలం లోని మారుమూల గ్రామంలో ఉన్న మాన్నె దత్త, ఐలాబాయ్ లకు ముగ్గురు కుమారులు. పెద్ద కుమారుడు సాయిరాం డిగ్రీ చేస్తూ చదువు కొనసాగిస్తున్నాడు. మంగళవారం అగ్నివీర్ ఇండియన్ నేవీలో సెలెక్ట్ అయ్యాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అతనికి అభినందించారు. మొట్టమొదటిసారిగా గ్రామంలో తమ కొడుకు నేవిలో ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి



**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
ఆధ్యాత్మిక మార్గంలో నడచి భగవంతుని కృపకు పాత్రులు కావాలని, ప్రముఖ సినీ టీవీ నటులు రచయిత దండనాయకుల సురేష్ కుమార్ అన్నారు. ఆసిఫాబాద్ లోని కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ మాల దీక్ష పరుల ఆహ్వానం మేరకు భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగబాల సురేష్ కుమార్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఉన్నారు.

## పోషణ కిట్ అందజేత



**ఇంద్రవెల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో టీబీ రోగులకు పోషణ కిట్‌ను మంగళవారం అందజేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముఖాడే ఉత్తం పాల్గొని బాధితులకు కిట్లను అందజేశారు. ప్రతినెల ప్రభుత్వం ఉచితంగా కిట్లు పంపిణీ చేస్తామన్నారు. టీబీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, రోగులు జాగ్రత్తలు పాటించి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ సూచించారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు

**ఖానాపూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణ కేంద్రంలో గల సుభాష్ నగర్ శివారులో మార్కెట్ యార్డ్ వెనకాల మంగళవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఖానాపూర్, పిఎస్ బ్లూ కోర్ట్ సిబ్బంది డి.నరసవ్వ, జి. నర్మద వారిపై రైడ్ చేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.3, 440 సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గైక్వాడ్ రాహుల్ తెలిపారు.

# కుభీర్‌లో ఆశా కార్యకర్తల ఆందోళన

**కుభీర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలో ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు మంగళవారం ఆందోళనకు దిగారు. మండలంలోని 43 గ్రామ పంచాయతీలకు చెందిన ఆశా కార్యకర్తలు కుభీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రభుత్వ మొండి వైఖరిని నిరసించారు. అక్కడి నుండి ర్యాలీగా బజార్ గల్లీ, ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనంతో కొన్నేళ్లుగా తాము ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 24 గంటలు పని చేయించుకుంటూ కనీస వేతనం ఇచ్చేందుకు ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా కార్యకర్తల ఆవేదనను ఆలకించి డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల అధ్యక్షురాలు సులోచన, లక్ష్మి, షాహానే గంగామణి, మాహెూర్ పద్మ, గోనె గిరిజ పాల్గొన్నారు.



## టిప్పర్, బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు



**దస్తూరాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
బుట్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నూర్ గ్రామ సమీపంలో మంగళవారం టిప్పర్, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యా యి. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని చెన్నూర్కు చెందిన శంకర్ గౌడ్, కలమడుగుకు చెందిన రాకేశ్ ద్విచక్ర వాహ నంపై కలమడుగు నుంచి చెన్నూర్కు వస్తుండగా పాండ్వాపూర్ కలమడుగు రహదారిపై టిప్పర్ ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను జగిత్యాలలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. శంకర్ గౌడ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..!



### కలెక్టర్ ఆదేశించినా సాగునీరివ్వరా?

**కడెం, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
పక్క నుంచే సాగునీరు వెళ్తున్న మళ్లించుకోలేని దుస్థితిలో మండలంలోని సదర్మట్ ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలే సాగు నీరందక కొందరి పొలాలు ఎండడంతో కలెక్టర్ అభిలాష అభినవ్ వాటిని పరిశీలించారు. ఏప్రిల్ చివరి వరకు సదర్మట్ చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని లింగాపూర్, నచ్చన్‌ఎల్లాపూర్, మాసాయిపేట్, కొత్త మద్దిపడగ, పాత మద్ది పడగ తదితర గ్రామాలకు సదర్మట్ కాలువ ద్వా రా వారబందీ పద్ధతిన సాగు నీరందించాలి. కానీ, ఒక్క రోజు మాత్రమే నీటిని అందిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. సదరమాట్ కాలువ ద్వారా కడెం ప్రాజెక్టు ఫీడింగ్ చేయడంతో తమకు అన్యాయం జరుగుతోందని కొత్తమద్దిపడగ, పెద్దూర్ండా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మురికి నీటి సమస్యపై.. ఆర్ఎస్పీ హెచ్చరిక





**కాగజ్‌నగర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
భట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి పక్కన గల గులంత్ ఫాతిమా మస్జిద్ ప్రాంగణం మురికి నీటితో నిండిపో వడంతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురికి నీరు నిలిచిపోవడంతో పర్యావరణా నికి హాని తో పాటు దుర్వాసనతో పాటు ఆరోగ్య స మస్యలు పెరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కు మార్ స్పందించి స్వయంగా మస్జిద్ ప్రాంగణాన్ని పరిశీలించారు. పరిస్థితి తీవ్రంగా ఉన్నందున కాగజ్‌నగర్ మున్సిపాలిటీ అధికారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు హెచ్చరించారు. వెంటనే నీటి నిలువు ను తొలగించి మస్జిద్ పరిసరాలను శుభ్రం చేయా లని ఆదేశించారు. కార్యక్రమంలో ఆవుల రాజ్ కుమార్, కాసిపాక రాజు, రామాటెంకి నవీన్, పార్వతీ అంజన్న, జిల్లా రాఘులయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నాయకులకు వివరించారు.

**బోడపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్ఎస్వి..**
కాగజ్‌నగర్ మండలంలోని బోడపల్లి గ్రామాన్ని మంగళవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ సందర్శించారు. గతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని, రైతులను మోసం చేసి వారి భూములను కాంగ్రెస్ స్వాధీనం చేసిందన్నారు. వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్యామ్ రావు, రాజ్ కుమార్, రాజు ఉన్నారు.

## మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు



**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
వ్యవసాయ యాంత్రీకరణ ఉపపథకం (ఎస్ఎంఏఎం) కింద రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించేందుకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు మండల వ్యవసాయ అధికారి వీరన్న తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50 శాతం సబ్సిడీపై ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయన్నారు. మండలానికి బ్యాటరీ స్ప్రేయర్స్-07, పవర్ స్ప్రేయర్స్ 06, రోటావేటర్స్ 04, (డిస్క్ హార్రోస్, కల్టివేటర్స్, ఎంబి ప్లవ్, కేజ్ వీల్స్) 05 తదితర పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆసక్తి, అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తుతో పాటు ఫొటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్‌తో పని చేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోటాపోటీగా సంతల వేలం

**కౌటాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
కౌటాల వారసంత, పశువుల సంత నిర్వహణ రుసుం వసూలు చేసేందుకు మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కోట ప్రసాద్ అధ్యక్షతన వేలం నిర్వహించారు. వ్యాపారులు పోటాపోటీగా వేలంలో పాల్గొన్నారు. కౌటాల వార సంతను రూ.7.25 లక్షలకు సదాశివపేట కాలనీకి చెందిన అనంతుల సాయికృష్ణ దక్కించుకున్నారు. పశువుల సంత వేలం దాదాపుగా గంటకు పైగా సాగించిది. చివరికి కోయగూడ కాలనీకి చెందినకు మురం సకారం రూ. 28.45 లక్షలకు దక్కించుకున్నారు. గతేడాది నిర్వహించిన వేలంలో వారసంత రూ.4.20 లక్షలు, పశువుల సంత రూ.11 లక్షలు పలికింది. గతేడాదితో పోల్చి తే ఈ సారి కౌటాల పంచాయతీకి రూ.20.37 లక్షల అదనపు ఆదాయం సమకూరింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ ముత్యం సమక్షంలో బందోబస్తు నిర్వహించారు. సమావేశంలో ఎస్సై మధుకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, మాజీ ఎంపీపీ విశ్వనాథ్, బీజేపీ జి ల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్, మాజీ సర్పంచ్ మౌనిక్, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)** లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ హరీష్ రాజ్‌లతో కలిసి పి.సి.పి.ఎన్.డి.టి. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యుల ద్వారా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 'బ్రూణ హత్యలు ఆపేద్దాం.. ఆడపిల్లలను రక్షించుకుందాం' అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బామ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలలో తగ్గిన బాలికల నిష్పత్తిపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని, స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్కానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డ్ డిస్క్ లో భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్-రేలకు సంబంధించిన వైద్యులు, సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, ఫిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా॥ ఎ.ప్రసాద్, డా॥కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎస్.ఓ. కాంతారావు, ఎన్.జి.ఓ.లు డా॥రాధిక, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు డా॥ రమణ, సి.ఐ. ప్రమోద్ రావు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా ఆరుగురికి స్వల్పగాయాలు

**సారంగాపూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)** అదుపుతప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఉట్నూర్ మండలం హస్నాపూర్‌లోని శంకరానాయక్ తండావాసులు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో ఆటోలో స్వగ్రామానికి వెళ్తుండగా సారంగాపూర్-అడెల్లి గ్రామాల మధ్య కుక్క అడ్డురావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో అందులో ప్రయాణిస్తున్న రాథోడ్ మారుణిబాయి, నీలాబాయి, సవిత, శశికళ, అన్నపూర్ణ, రతన్ సింగ్‌కు స్వల్పగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందివ్వడంతో నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)** పోలీసు బాధిత కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గతేడాది తాంసి పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ ఎం. గంగన్న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈమేరకు ఆయన భార్య ప్రమీళకు మంగళవారం పోలీసు కార్యాల యంలో రూ. 8 లక్షల భద్రత చెక్కు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా జిల్లా పోలీసు యంత్రాం గాన్ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో భక్త ప్రహ్లాద్, సీసీ దుర్గం శ్రీనివాస్, సూపరింటెండెంట్ గంగాధర్, వెంకటేశ్వర్లు, జైస్వాల్ కవిత పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలపై త్రిసభ్య కమిటీ విచారణ



**తలమడుగు, మార్చి 25 (ప్రభాత సమాచారం)** మండలంలోని సుంకిడి, ఝరి గ్రామాల్లో ఇటీవల అప్పుల బాధతో ఇద్దరు రైతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా రైతు ఆత్మహత్యల నివారణ కోసం ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులు మంగళవారం గ్రామాల్లో విచారణ చేపట్టారు. కమిటీ సభ్యులైన ఆదిలాబాద్ ఆర్డీవో వినోద్, డీఎస్పీ జీవన్ రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ఏడీ రాంకిషన్, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎస్సై అంజమ్మ, వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి ఝరి గ్రామానికి చెందిన రైతు గడం పోతారెడ్డి కుటుంబ సభ్యులను విచారించారు. రైతుకు ఎన్ని ఎకరాల పొలం ఉంది? కౌలుకు ఎన్ని ఎకరాలు తీసుకున్నాడు? పెట్టుబడి సాయం ఏబ్యాంకులో తీసుకున్నాడు? ప్రైవేట్ అప్పులు ఎంత తీసుకున్నారు? అని వివరాలు సేకరించారు. అనంతరం సుంకిడి గ్రామానికి చెందిన రైతు కుమ్మరి లింగన్న ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. రైతు వ్యవసాయ వివరాలు, పట్టా పాసు బుక్లను, బ్యాంక్ ఖాతాలు, అప్పులు, కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

**జైపూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)** నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. జైపూర్ మండలం లోని పొన్నూరు క్రాస్ వద్ద కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఆటోమేటిక్ 5 సీసీ కెమెరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ చేయవచ్చన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**లక్ష్మణచందా, మార్చి 25 (ప్రభాత సమాచారం)** రోడ్డు ప్రమాదంలో లైన్‌మెన్ గాయపడ్డ ఘటన మంగళవారం లక్ష్మణచందా మండలంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. మండలానికి చెందిన గుడమెల రాజు నర్సాపూర్ లో లైన్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వడ్యాల్ పరిధిలో విద్యుత్ బిల్లులు వసూలు చేసి తిరిగి బైక్ పై వెళుతుండగా కనకాపూర్ క్రాసింగ్ వద్ద ఓ కారు ఢీకొంది. ప్రమాదంలో రాజు తీవ్రంగా గాయపడటంతో వెంటనే నిర్మల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



## రేషన్ కార్డుల్లో మార్పు, చేర్పులపై విచారణ షురూ

**ఆదిలాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్కార్డుల జారీతో పాటు కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించేలా ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈమేరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన వారంతా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా భారీగా అప్లికేషన్లు వెల్లువెత్తాయి. ఇందులో అర్హులైన వారిని గుర్తించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా అధికారులు మంగళవారం ఆ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎండీ. వాజీద్ అలీ, ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ సంపతి శ్రీనివాస్ పట్టణంలోని విద్యానగర్‌లో అర్హుల గుర్తింపు విచారణ చేపట్టారు. అధికారులు నేరుగా దరఖాస్తుదారుల ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. వాటిని వెంటనే ప్రత్యేక యాప్‌లో వివరాలను నమోదు చేశారు. మార్పులు, చేర్పులతో పాటు కొత్త రేషన్కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలపై క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నెన్నెల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొమ్మెన హరీష్ గౌడ్ మంగళవారం గడ్డం సాంబమూర్తికి రూ. 60,000, పెద్ద తండా గ్రామానికి చెందిన ధరావత్ నవీన్‌కు మరో రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. నిరుపేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## ఉత్తమ బోధనకు అవార్డు

**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

విద్యార్థుల్లో ఇంగ్లిష్ అంటే భయం పోగొట్టి.. వెనుకబడిన విద్యార్థులు సైతం చదవడం, రాయడం, మాట్లాడటంలో ప్రతిభ చూపేలా కృషి చేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్ (సీఆర్) కె.ప్రవీణ్ కుమార్ను అవార్డు వరించింది. ఉట్నూర్లోని పీఎంఆర్స్ భారత్ దేఖో సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం యంగ్ ఒరేటర్ క్లబ్(వైఓసీ) అ వార్డుల ప్రదానోత్సవం జరిగింది. కెరమెరి మండలం రాంజీగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్టీ ప్రవీణ్ కుమార్ ఉత్తమ ఇంగ్లిష్ టీచర్ అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. గత నెల 20న రాంజీగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా సందర్శించారు. విద్యార్థుల ఇంగ్లిష్ ప్రావీణ్యతను గుర్తించారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ కృషిని గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఏసీఎంవోలు పుర్క ఉద్ధవ్, జగన్ అవార్డు ప్రదానం చేశారు. ఉమ్మడి జిల్లాలో 16 మందిని అవార్డు చేయగా, ఇందులో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన వారు నలుగురు ఉన్నారు.

## బాయిజమ్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

బాయిజమ్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల దవాఖాన ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. గర్భిణులు, బాలింతలు, డయాలసిస్ రోగులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్పై అవగాహన కల్పించాలి

**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

అనుమతులు లేని లేఅవుట్లను క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్ఆర్ఎస్పై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 31 లోగా అర్హులు ఈ పథకం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో డీపీవో భిక్షపతి, ఎంపీడీవో శంకరమ్మ, ఎంపీవో వాసుదేవ్, హౌసింగ్ డీఈ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేటలో న్యాయవాదుల విధులు బహిష్కరణ




**లక్షెట్టిపేట, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట న్యాయస్థానంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు అధిక మవుతు న్నాయని హైదరాబాద్‌లో న్యాయవాది ఇజ్రాయిల్ ఎర్రబాబుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిందితులను ఖటినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, కారుకూరి సురేందర్, భూంరెడ్డి, సత్తన్న, సత్యనారాయణ, శ్రీధర్, గోవింద్‌రావుతో పాటు న్యాయవాదులు ప్రదీప్‌కు మార్, రాజేశ్వర్, ప్రకాశం ఉన్నారు. మంచిర్యాల పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యా యవాదులు నిరసన చేపట్టారు. హైదరాబాద్‌లోని చెంబాపేటలో అడ్వకేట్‌ను హత్య చేసిన వ్యక్తులను శిక్షిం చాలన్నారు. మంచిర్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టును బహి ష్కరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అ సోసియేషన్ ఎలక్షన్ కమిషనర్ అనిల్‌రాజు, స్వామి, జగన్, మురళి, రవి, మల్లేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వీవోఏల ముందస్తు అరెస్ట్



**నర్సాపూర్ (జి), మార్చి 25 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా సెర్ఫ్ వీవోఏల సమస్యపై చలో హైదరాబాద్ ధర్నా పిలుపు మేరకు నర్సాపూర్ (జి) మండలంలో సెర్ఫ్ వీవోఏలను పోలీసులు ముందస్తుగా మంగళవారం ఉదయం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వీవోఏల అనిల్, ఉదయ్, రవి మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.26వేల వేతనం ఇవ్వాలని కోరారు. రూ.5 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలని తదితర డిమాండ్‌తో చలో హైదరాబాద్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానీ శాంతియుతంగా నిరసన తెలియజేసేందుకు వెళతున్న తమను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని తెలిపారు.

## నార్నూర్ జట్టుకు రెండో బహుమతి

**నార్నూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలంలో ఇటీవల నిర్వహించిన నాక్ అవుట్ క్రికెట్ క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలకు నార్నూర్ వీసీసీ జట్టు క్రీడాకారులు పాల్గొనగా రెండో బహుమతిని దక్కించుకున్నారు. యువకులు ఫైనల్ కు చేరుకొని రన్నరప్‌గా నిలవడం మండలానికి గర్వకారణమని పలువురు వారిని అభినందించారు. భిక్కు రాథోడ్, సికిందర్, రాఘవేంద్ర, సిద్ధూ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## షోకాజ్ నోటీసుకు వివరణ ఇచ్చిన రావి శ్రీనివాస్

**ఆసిపాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**



సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఇటీవల ఇచ్చిన షోకాజ్ నోటీస్‌కు మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు, ముగ్గురు నాయకులు మంత్రి సీతక్కకు తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలిపానని, నాకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ఈర్షలేదన్నారు. పార్టీ కార్యకర్తల నుంచి పెరుగుతున్న ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వివరణ తెలపాలనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఇంటికి వెళ్లానని, నాకు వేరే ఉద్దేశం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయం కోసం కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, నాయకులు పాల్గొన్నారు.

## తల్వార్‌తో బెదిరించిన మీడియాలో పోస్ట్ చేసిన ఒకరిపై కేసు నమోదు

**ఆదిలాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

తల్వార్‌తో ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు సదరు వ్యక్తిపై సుమోటో, ఆమ్స్ ఆక్ట్‌లో కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ కు సంబంధించిన సలీం ఖాన్ అనే వ్యక్తి సోషల్ మీడియా అయిన ఇన్‌స్టాగ్రామ్‌లో తల్వార్లతో ఒక పోస్టును పెట్టారని వెల్లడించారు. ఇదివరకే సలీం ఖాన్ అనే వ్యక్తి పలు ముఖ్యమైన కేసులలో నిందితుడుగా ఉన్న విషయాన్ని ఆయన వెల్లడించారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఎలాంటి వీడియో లు అయినా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్ల యితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతారని హెచ్చ రించారు. అదేవిధంగా కత్తులతో కానీ తల్వార్లతో గాని, బొమ్మ తుపాకులతో కానీ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం ఆమ్స్ ఆక్టిలో కేసు నమోదు చేయడం జరుగు తుందని తెలిపారు.

# 'పని ఒత్తిడితో విద్యుత్ ఆపరేటర్ మృతి'



- ఇంటి పెద్ద మరణించడంతో రోడ్డున పడ్డ కుటుంబం
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు
- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే అపరేట్ ప్రమోదం మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆరోపణ
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

**ముథోల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ముధోల్ నియోజకవర్గం పరిధిలో పని ఒత్తిడితో డిటిపి ఆపరేటర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడమే కాకుండా కుటుంబాన్ని వీధిన పడేసింది. బైంసా డివిజన్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఒక్కొక్క సబ్ స్టేషన్‌కు ముగ్గురు ఆపరేటర్‌లను నియమించవలసి ఉండగా విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల కిందిస్థాయి ఆపరేటర్‌ణు పట్టించుకోవడంతో నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ముధోల్ నియోజకవర్గంలోని బాసర మండలంలో ఉన్నత స్థాయి అధికారుల ఒత్తిడి వల్ల నిండు ప్రాణం బలిగొంది. ముధోల్ మండలానికి చెందిన విద్యుత్ ఆపరేటర్ ప్రమోద్ బాసరలో విధులు నిర్వహిస్తూ డివైడర్‌ను ఢీకొని ప్రమాదానికి గురయ్యారు. దీంతో మృతుడి కుటుంబం అనాధగా మారింది. గతంలో విద్యుత్ సబ్‌స్టేష్ కార్మికుల విధులపై డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆఫ్ హైదరాబాద్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. విద్యుత్తు సబ్ స్టేషన్‌లో ఇద్దరు కార్మికులతో పాటు మూడవ ఆపరేటర్‌ని నియమించాలని డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో విద్యుత్ సదరు అధికారులు ఈ నెల మూడో తారీఖు నుంచి ఒక్కొక్క ఆపరేటర్‌కు పది రోజులు విధుల్లో పనిచేసేలా చూస్తామని సమాధానం ఇవ్వడం జరిగింది. ఒకవేళ ఆపరేటర్ లేనియెడల డిపార్ట్మెంట్ పరంగా ఉద్యోగిని ఇచ్చి ఆపరేటర్ పనులు చేయవలసి ఉంటుంది. ఈ సమస్యలను విద్యుత్తు ఉన్నత స్థాయి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తూ కాలయాపన కొనసాగిస్తున్నారు. దీంతో విద్యుత్ ఆపరేటర్లు 24 గంటల సైతం విధులు కొనసాగిస్తూ మానసికంగా శారీరకంగా ఆందోళనకు గురవుతున్నారు. రాత్రులు సైతం విధులు నిర్వహిస్తూ నిద్రలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఆలోచించి విద్యుత్ కార్మికులతో పాటు వారి కుటుంబాలను కాపాడవలసిన బాధ్యత సదరు అధికారులపై ఉంది.

# ఆశాలపై లాఠీచార్జి అమానుషం : యూనియన్ ఆధ్వర్యంలో నిరసన

**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు హైదరాబాద్ వెళ్లిన ఆశ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని తెలంగాణ ఆశ కార్యకర్తల యూనియన్(సీఐటీయూ) నాయకులు అన్నారు. మంగళవారం బెల్లంపల్లిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా రూ. 18వేలు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్, నాయకులురాళ్లు రాణి, ఎం.భాగ్యలక్ష్మి, కే.నసీమా, ధనలక్ష్మి, లత, సుజాత, అరుణ, మాణిక్యం, పరమేశ్వరి, స్రవంతి, స్వరూప, భారతి, గంగారాణి, రజియా పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహానికి వినతి...**
తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కన్నెపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రులను కలిసి సమస్యలను విన్నవించేందుకు వెళ్లిన తమను అక్రమంగా అరెస్టు చేసి దురుసుగా ప్రవర్తించడం హేయమైనచర్య అన్నారు. బెజ్జూర్



మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు ఆశ కార్యకర్తలు నిరసన తెలిపారు. యూనియన్ మండల అధ్యక్షురాలైన సరోజన మాట్లాడుతూ హెల్త్ కమిషనర్ కార్యా లయం ఎదుట నిరసన శాంతియుతంగా నిరసన తెలిపిన ఆశ కార్యకర్తలపై పోలీసులు లాఠిచార్జి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.



## బండి సంజయ్‌పై ఫిర్యాదు

**కౌటాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
కౌటాల మండలంలోని భారాస పార్టీ నాయకులు మంగళవారం కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎటువంటి నిజాయితీగల ఆధారాలు లేకుండా చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బండు పటేల్, ఆడే నాందేవ్, గోవింద్ రావు, ఆనంద్, రామయ్య, తదితరులు ఉన్నారు.

## బెటాలియన్‌లో సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
హాజీపూర్ మండలం గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్లో హైదరాబాద్ కేర్ ఆస్పత్రి సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కమాండెంట్ పి. వెంకటరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బెటాలియన్ అధికారులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు సాధారణ వైద్య పరీక్షలతోపాటు ఎముకలు, కీళ్లు, జీర్ణాశయ, మూత్రపిండాలు తదితన ప్రత్యేక వైద్య చికిత్సలను కేర్ ఆస్పత్రి వైద్యులు ప్రభాకర్, ఆదిత్య, రమీజ్బంజ్వాని పరీక్షలు చేశారు. బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్లు ఆర్.నాగేశ్వరరావు, కాళిదాసు, యూనిట్ మెడికల్ అధికారి డాక్టర్ సంతోష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో స్త్రీనిధి రుణ బకాయిల వసూళ్లపై అధికారులు దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్డీవో దత్తారావుతో కలిసి సహాయ ప్రాజెక్టు మేనేజర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సాధికారత కల్పించే లక్ష్యంతో అందించిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 28వ తేదీని తుది గడువుగా నిర్ణయించామని పేర్కొన్నారు. రుణగ్రహీతలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి గడువులోగా వందశాతం రుణాలు వసూలు చేయాలన్నారు. సమావేశంలో అదనపు డీఆర్డీవో రామకృష్ణ, రిసోర్స్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ గ్రామీణ మండలంలోని చిర్రకుంట 11కేవి విద్యుత్ ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఊర్మిళ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటి గంటలకు వరకు చిర్రకుంట, మాలాంగొంది, తుంపల్లి, కోసారా, పండిబంద గ్రామాల్లో అంతరాయం ఏర్పడనుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## 27న ఎక్సైజ్ వాహనాల వేలం



**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడి జప్తు చేయబడిన 23 ద్విచక్రవాహనాలకు ఈనెల 27న ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. వేలంలో పాల్గొనే వారు వాహన విలువలో 50 శాతం ఈఎండీ ముందస్తుగా చెల్లించాలని పేర్కొన్నారు. వాహనాల పరిశీలన, ఇతర సమాచారం కోసం స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# 'పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు'



**బెజ్జూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
అటవీశాఖ అధికారులు పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం రైతులతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలోని గ్రామాల్లో తాగునీటి బోర్లు వేసుకునే అవకా శంకల్పించాలన్నారు. హక్కుపత్రాలు ఉన్న రైతులు పత్తి కట్టే తీసేందుకు ఇబ్బందులకు గురిచేయవద్దని పేర్కొన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి సర్వే నిర్వహించి, రైతులు భూములు సాగు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని డీఎఫ్వో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ ఎంపీపీ దుబ్బుల నాన్నయ్య, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర్, నాయకులు పారుపల్లి పోశం, ఉమామహేష్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేర్చేదాకా ఉద్యమిస్తాం



**నిర్మల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
డిమాండ్‌లు పరిష్కరించే దాకా ఉద్యమిస్తామని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద గల గాంధీ విగ్రహం చుట్టూ ఆశ వర్కర్లు మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి ని రసన తెలిపారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. 'చలో హైదరాబాద్'కు వెళ్తున్న ఆశ వర్కర్లను ముందస్తు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో భవిష్యత్‌లో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ, కోశాధికారి రామలక్ష్మి, నాయకులు భాగ్యలక్ష్మి, మంగ, రాణి, సరోజ, సంగీత, లావణ్య, గంగ, ల క్ష్మి, కృష్ణవేణి, శారద, పద్మ తదితరులున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం



**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్ విరాళం అందించారు. మంగళవారం విగ్రహ ఏర్పాటు కమిటీ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు. వార్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటులో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

## అయిల్‌ఫాం సాగుపై సదస్సు

**నర్సాపూర్ (జి), మార్చి 25 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని రైతువేదికలో అయిల్‌ఫాం సాగుపై శాస్త్రవేత్త డాక్టర్ బీఎన్ రావు, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమశాఖ అధికారి బీవీ రమణ మంగళవారం సదస్సు నిర్వహించారు. వేసవిలో నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. మొదటి సంవత్సరం నుంచి 30 నెలల వరకు వచ్చిన పూత, గెలలు తొలగించాలని తెలిపారు. డైరీలో సూచించినట్లు తప్పనిసరిగా మొక్కలకు పోషకాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు భూమయ్య, రాంచందర్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిన్న రామయ్య, హార్టికల్చర్ అధికారులు జావీదో పాషా, మౌనిక, ఏఈవోలు గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తిచేయాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మండలంలోని నవేగాంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పనులు చేపట్టని లబ్ధిదారులతో మాట్లాడాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. నిర్మాణ దశలోని ఇళ్లను పూర్తిచేయడంపై దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం ప్రారంభంలోగా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మిషన్ భగీరథ నీరందని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైపులైన్ల లీకేజీ, బోరు బావుల మరమ్మతులు పూర్తిచేయాలన్నారు.



## విద్యార్థుల జంగల్ సఫారీ

**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండలం గఢ్ పూర్ మండల పరిధిలోని ఎంసీసీ క్వారీలో గల జంగల్ సఫారీలో మంగళవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాలకు చెందిన బీజెడ్సీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ట్రెక్కింగ్ చేశారు. అటవీ ప్రాంతాన్ని పర్యటిస్తూ వివిధ రకాల చెట్లతో పాటు మెడికేటెడ్ చెట్లు, సఫారీలో ఉన్న వివిధ రకాల పక్షులు, జంతువుల గురించి తెలుసుకున్నారు. గడ్డి వనాలు, ఎత్తయిన కొండలు, అటవీ అందాలను తిలకించారు. ఎఫ్బీవోలు రాజేందర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి యువకుడు ఆత్మహత్య

**దండేపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**



గోదావరిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై తహసినొద్దీన్ తెలిపిన వివరాల మేరకు లక్సెట్టిపేట పట్టణంలోని మహాలక్ష్మివాడకు చెందిన ప్రైవేటు ఉద్యోగి భూమి విష్ణువర్ధన్ (22) రెండు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. మందులు వాడుతున్నా తగ్గకపోవడంతో మనస్థాపానికి గురయ్యాడు. సోమవారం సాయంత్రం బైక్ తీసుకుని ఇంటినుండి బయటికి వెళ్లాడు. రాత్రి సమయంలో బైక్ గూడెం గోదావరి వంతెనపై నిలిపి ఉంచినట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు అనుమానం వచ్చి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. మంగళవారం ఉదయం గోదావరి వద్దకు వెళ్లి చూడగా మృతదేహం తేలి ఉంది. మృతుడు ఆరు నెలల కిత్రం ప్రేమ వివాహం చేసుకున్నాడు. మృతుని సోదరుడు మణిదీప్ ఫిర్యాదు మేంకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

## గెలుపోటములను సహజం

**నిర్మల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ఏయే పనిలోనైనా గెలుపోటములు సాధారణమేనని.. వాటిని పట్టించుకోకుండా మన బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకెళ్లాలని సైక్రియాటిస్ట్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని సోఫీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని ముందుకుసాగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

**బెల్లంపల్లి, మార్చి 25 (ప్రభాత సమాచారం)**

ముల్కలపేట గ్రామానికి చెందిన కామేర విజయ్ గ్రామ శివారులో భూమి కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగుచేస్తున్నారు. అడవి పందులు రాత్రి పంటపై దాడి చేయగా సుమారుగా ఒక ఎకరం వరకు నష్టం వాటిల్లింది.. పంటకు నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో అటవీ డిప్యూటీ సెక్షన్ అధికారి పాష, బీట్ అధికారి శ్రీనివాస్, ఏఈఓ హెప్సిబా వచ్చి పంటను పరిశీలించారు.





# 'జల' ఘోష

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఏజెన్సీ మారుమూల గ్రామా ల్లో అప్పుడే తాగునీటి తండ్లాట మొదలై ఆదివాసీలు దాహంతో అల్లాడుతున్నారు. ఈ యేడు ఫిబ్రవరిలోనే జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో భూగర్భ జలాలు వేగంగా అడు గంటుకుపోతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 38 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం గిరిజనుల ధరికి చేరడం లేదు. ఏజెన్సీలో ఆదివాసీ గిరిజనులకు ఇప్పటికీ వ్యవసాయ బావులే దిక్కవుతున్నాయి. సిరికొండ మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నిజాంగూడ గ్రామంలో స్థానికులకు తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో సమీప వ్యవసాయ బావుల నుంచి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులే వాయిపేట్, భీంపూర్, సూర్యపేట, కుంట గూడ, పాలవాగు, రాంజీగూడ, చెమ్మన్‌గుడితో పాటు మరెన్నో ఆదివాసీ గూడాల్లో తాగునీటి ఎద్దడి కనిపిస్తుంది. అంతేకాకుండా, ఏజెన్సీలోని బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల్లోని పలు ఆదివాసీ గూడాల్లో తాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. గిరిజనులు కలుషిత నీటిని తాగి విష జ్వరాల బారీన పడుతున్నారు. ఇప్పటికే గ్రామాల సమీపంలోని వాగులు, కుంటలు అడుగంటడంతో తాగునీటి ఇబ్బందులు మరింత తీవ్రమవుతున్నాయి. మిషన్ భగీరథ పైపులైన్ వేసిన అధికారు లు సక్రమంగా నీటిని సరఫరా చేయడం లేదని ఆదివాసీలు పేర్కొంటున్నారు. చిన్నపాటి సమస్యలను పరిష్కరిస్తే మారుమూల గిరిజన గూడాలకు తాగునీటి ఇబ్బందులను తీర్చే అవకాశం ఉంటుంది. కానీ, అధికారు లు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీలో పరిస్థితి ఇలా ఉంటే అధికారులు ఇంటింటికీ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం గమనార్హం.



**వ్యవసాయ బావులే దిక్కు...**

ప్రతీ ఇంటికి తాగునీటిని సరఫరా చేయాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథతో ఆశించిన స్థాయిలో ప్రయోజనం కనిపించడం లేదు. వేసవి ప్రారంభం లోనే నీటి ఎద్దడి తలెత్తడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో ఆది వాసీ గిరిజనులకు వ్యవసాయ బావులే దిక్కవుతున్నాయి. గత్యంతరం లేక అందుబాటులో ఉన్న వ్యవసాయ బావుల నుంచి తాగునీటిని తీసుకొచ్చి దాహం తీర్చుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదకర సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. వేసవిలో ఈ బావుల్లోనూ నీటి నిల్వలు అడుగంటుకుపోవడంతో ఒర్రెలు, వాగుల్లో చెలిమెలు తవ్వి తాగునీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని ఆదివాసీలు పేర్కొంటున్నారు. మైదాన ప్రాంతాల్లో కొంత మేరకు మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా.. ఏజెన్సీ మారుమూల గ్రామాల్లోనే సమస్యగా మారింది. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు వ్యవసాయ బావుల వద్దనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. నిత్యం కిలోమీటర్ల నడకతో తాగునీటిని తీసుకొచ్చుకుంటున్నారు. ఎడ్లబండిని కలిగి ఉన్నవారు డ్రమ్ముల్లో నీటిని తెచ్చుకుంటున్నారు. మండుతున్న ఎండల కు వ్యవసాయ బావులు కాస్త ఎండిపోవడంతో స్థానిక ఆదివాసీ గిరిజనులకు తాగునీటి కష్టాలు మరింత తీవ్రమవుతున్నాయి.

**వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు...**

ఏజెన్సీలో గుక్కెడు మంచి నీళ్లయిన దొరక్కపోవడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగుతూ ఆదివాసీలు అనారోగ్య సమస్యల బారీన పడుతున్నారు. ప్రధానంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో మంచం పడుతున్నారు. మెరుగైన వైద్యం కూడా అందకపోవడంతో యేటా పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ముఖ్యంగా ప్రతియేటా వేసవిలోనే నీటి ఇబ్బందుల వల్ల కలుషిత నీటితోనే గొంతు తడుపుకునే పరిస్థితి ఏర్పడుతుంది. దాదాపుగా అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా పైపులైన్ వేసినప్పటికీ.. నీటిని సరఫరా చేయకపోవడంతో వ్యవసాయ బావులు, బోరుబావులతో దాహం తీర్చుకుంటున్నారు. ఆదివాసీలను చుట్టుమడుతున్న అనారోగ్య సమస్యలకు తాగునీటి సమస్యే ప్రధాన కారణమని



ప్రభుత్వం గుర్తించినా.. దిద్దుబాటు చర్యలను చేపట్టడం లేదు. అంతేకాకుండా పలుమార్లు మిషన్ భగీరథ నీరు రావడం లేదని సంబంధిత అధికారులకు తెలిపినా.. ప్ర యోజనమే లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రతీయేటా వర్షాకాల సీజన్ ప్రారంభంలోనూ డయేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారీన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఆదివాసీ గిరిజనులు ఎదుర్కొంటు న్న అనారోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ కూడా దృష్టి సారించకపోవడంతో ప్రాణాంతక వ్యాధులు చుట్టుముడుతున్నాయి. కనీసం క్లోరినేషన్ చేయకుండానే కలుషిత నీటిని తాగుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. పంచాయతీ సిబ్బంది కూడా తేలికగానే తీసుకోవడంతో గిరిజనులకు తాగునీటి సమస్యలు తప్పడం లేదు.



# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం



తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తింది భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడిరది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# వార్నర్‌కు శ్రీలీల క్లాసులు

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# ప్రభాస్ కార్ కలెక్షన్ చూస్తే మతిపోవాల్సిందే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హారర్ కామెడీ డ్రామాగా రాబోతున్న ఈ మూవీలో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపిస్తుండడంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని తెగ వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. త్వరలోనే ఈ సినిమా అడియన్స్ ముందుకు రానుంది. అలాగే తన కొత్త ప్రాజెక్ట్స్ పై ఫోకస్ పెట్టాడు డార్లింగ్. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ప్రభాస్ లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్, రెమ్యునరేషన్ గురించి సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. ప్రభాస్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.100 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నాడు. నివేదికల ప్రకారం డార్లింగ్ ఆస్తి రూ.240 కోట్లకు పైగా ఉంటుందట. ఇక ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌కు దాదాపు రూ.2 కోట్లు తీసుకుంటాడని సమాచారం. అంతేకాకుండా ప్రభాస్ వద్ద కార్ కలెక్షన్ చూస్తే దిమ్మతిరిగిపోద్ది. ప్రస్తుతం డార్లింగ్ వద్ద రోల్స్ రాయిస్ ఫాంటమ్ కారు ఉంది. ఈ కారు విలువ రూ.8 కోట్లు. ఇండస్ట్రీలో అక్షయ్ కుమార్, షారుఖ్ ఖాన్, అమితాబ్ బచ్చన్ వద్ద మాత్రమే ఈ కారు ఉందట. అలాగే డార్లింగ్ దగ్గర రూ.2.08 కోట్ల విలువైన జాగ్వార్ %శజీR% కారు సైతం ఉంది. అలాగే రూ.1 కోటి విలువైన రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారుతోపాటు.. డార్లింగ్ గ్యారేజీలో లాంబోర్గిని అవెంటడోర్ రోడ్ స్టర్ కారు ఉంది. దీని విలువ రూ.6 కోట్లు ఉంటుంది. అలాగే రూ.68 లక్షల విలువైన %దీవీజె శ%3 ఉన్నాయి. ప్రస్తుతం రాజాసాబ్ సినిమాతోపాటు డైరెక్టర్ హను రాఘవపూడి డైరెక్షన్ లో ఒక సినిమా.. సలార్ 2 చిత్రాల్లో నటిస్తున్నాడు డార్లింగ్.



# బాప్ రే..!

సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. అదృష్టం తలుపుతట్టడం ఆలస్యమైతే అయిందిగానీ... ఆ అమ్మడి స్పీడ్ ఇప్పుడు మామూలుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కి నెట్టేస్తోంది. ఆ స్పీడ్ చూస్తోంటే... త్వరలోనే టాప్ చైర్ ఎక్కేలా కనిపిస్తోంది. ఆ బ్యూటీ ఎవరో భాగ్యశ్రీ బోర్సే. కొన్నాళ్లుగా ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది భాగ్యశ్రీ బోర్సే. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పు డు మాత్రం ఇండస్ట్రీ అంతా తనదే అనేస్తోంది. 'మిస్టర్ బచ్చన్'తో టాలీవు డ్ ఎంట్రీ ఇచ్చిందీ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే నటన పరంగా, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసింది. సినిమా ఫ్లాప్ గా నిలిచినప్పటికి ఈ భామ క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఓ సినిమా అలా సెట్స్ పైకి వెళ్లగానే.. మరో క్రేజీ ప్రాజెక్ట్కు సైన్ చేస్తోంది. ఇంకా చెప్పాలంటే రాబోయే సినిమాల న్నీ ఈ భామవే. అంతే కాదు స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపో తుంది. ప్రజెంట్ దుల్కర్ సల్మాన్ తో 'కాంత' మూవీ చేస్తోంది. విజయ్ దేవరకొండతో 'కింగ్ డమ్' చేస్తోంది. దీనితో పాటు రామ్ పోతినేనితో రొమాన్స్ చేయనుంది. అయితే ఈ మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే రిలీజ్ కానున్నట్లు తెలు స్తోంది. 'కింగ్ డమ్' మేలో రిలీజ్ అవుతోంది. ఇక రామ్ తో చేస్తున్న మూవీ శరవేగంగా షూటింగ్ జరుపు కుంటోంది. త్వరలోనే షూటింగ్ కంప్లీట్ చేసుకోనుంది. ఈ సినిమా ఈ ఏడాది సెకండాఫ్ లో రిలీజ్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. దుల్కర్ తో చేస్తున్న 'కాంత' మూవీ ఇయర్ ఎండింగ్ లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఏడాదిలో మూడు సినిమాలు రిలీజ్‌లో పెట్టిందీ చిన్నది.

# పటిష్టమైన నిఘాతో గంజాయిని నియంత్రించాలి




## పోలీసు అధికారుల సమీక్షా సమావేశంలో రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా

**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచి పూర్తిగా నిషేధించేందుకు చర్యలు చేపట్టాలని రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో నెల వారి కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి డీసీపీలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్‌లు, ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. ముందుగా పోలీసు స్టేషన్ డివిజనల్ జోన్‌ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీటుకు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై ఆయన అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్థి నేరా లు, ఫోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు కేసుల పరి ష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని స్టేషన్ వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక పోలీసు అధికారి చట్టబద్దంగా పని చే యాలని, మంచిగా పని చేసినప్పుడు వారికి గుర్తింపు వ స్తుందన్నారు. ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో న్యాయపరంగా, పారదర్శ కంగా విచారణ జరుపాలని, ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు సమయం కేటాయించాలన్నారు. అలాగే పెండింగ్ కేసులను సమీక్షించాలన్నారు. ఏదైన సంఘటన జరిగినప్పుడు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలాన్ని తప్పనిసరిగ్గా వెళ్లాలని సూచించారు. అప్పుడే క్షేత్ర స్థాయి సమాచారం సేకరించగలుగుతారన్నారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసుల్లో ప్రతిభ కనబ రిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.






### అమెరికాలో అరుదైన ఘనత సాధించిన మంచిర్యాల జిల్లా విద్యార్థి

# ప్రపంచంలోని ఏ దేశంలోనైనా వైద్యసేవలు అందించేలా అవకాశం

**మంచిర్యాల, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్రానికి చెందిన మాధవరపు యశిక ప్రతిష్టాత్మకమైన యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్ (యూఎస్ఎంఎల్ఎస్ఈ)లో అరుదైన ఘనత సాధించింది. రెండు విడతలుగా జరిగిన పరీక్షల్లో ఫ్యామిలీ మెడిసిన్లో సీటు సంపాదించింది. మూడేళ్ల తర్వాత వచ్చే పీజీ పట్టాతో ప్రపంచంలోని ఏ దేశంలోనైనా వైద్యసేవలు అందించేలా అవకాశాన్ని అందిపుచ్చుకుంది. యశిక 1 నుంచి ఇంటర్ వరకు హైదరాబాద్‌లో పూర్తి చేసింది. బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాలతో అనుసంధానమైన అమెరికా న్యూయార్క్ లోని జేవియర్ వైద్య కళాశాలలోని ఎండీ(డాక్టర్ ఆఫ్ మెడిసిన్) కోర్సును పూర్తి చేసి అమెరికాలోని చికాగోలో 18 నెలల స్టెప్-1, స్టెప్-2 క్లినికల్స్ కూడా పూర్తి చేసింది. తల్లిదండ్రులు శిల్ప, రాజేశ్వర్ రావు రాజకీయాల్లో రాణిస్తున్నారు. యశికను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావుతో పాటు హాజీపూర్ మండల వాసులు ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## ఏటీఎం కార్డు మార్చి.. రూ.40వేలు కాజేసి

**ముథోల్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**



ఏటీఎంలో నగదు విత్ డ్రా చేసేందుకు వచ్చిన ఓ యువకుడిని ఏమార్చి అతని కార్డును తన వద్ద ఉన్న కార్డుతో మార్చి నగదు తస్కరించిన ఘటన బైంసా పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. మండలంలోని దేగాంకు చెందిన ఆదర్శ్ బ్యాంకు ఖాతా నుంచి నగదు విత్ డ్రా చేసేందుకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఏటీఎంకు వచ్చాడు. డబ్బులు విత్ డ్రా చేస్తున్న క్రమంలో చింతల్లో రికి చెందిన జాదవ్ బాలాజీ డబ్బులు డ్రా చేసిస్తానని చెప్పి అతని కార్డు తీసుకున్నాడు. కొద్దిసేపటికి డబ్బులు రావడం లేదని, బ్యాంకులో అడగాలంటూ తన వద్ద కార్డు మార్చి ఇచ్చాడు. గమనించని ఆదర్శ్ పని నిమిత్తం గ్రామానికి వెళ్లగా రూ.పదివేల చొప్పున రూ.40వేలు డ్రా చేసినట్లు ఫోన్‌కు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో వెంటనే భైంసాకు చేరుకుని ఏటీఎం పరిసరాల్లో గాలించగా సదరు వ్యక్తి కనిపించాడు. నిలదీయగా పారిపోయేందుకు యత్నించాడు. పోలీసులకు సమాచారమిచ్చి అప్పగించారు. పోలీసులు అతని వద్ద తనిఖీ చేయగా ఏటీఎం కార్డు, జేబులో నగదు లభించింది.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## విద్య,ఉపాధి అవకాశాలు కల్పించాలి



**నేరడిగొండ, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
విద్య, ఉపాధి రంగాల్లో వెనుకబడిన ఆదివాసీ పర్ధాన్లకు అవకాశాలు కల్పించాలని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ఉయిక సుదర్శన్ అన్నారు. హైదరాబాద్‌ఓలని ప్రజాభవన్‌లో నోడల్ అధికారి దివ్యదేవరాజన్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని తొమ్మిది ఆదివాసీ గిరిజన తెగల్లో వెనుకబాటులో ఉన్న పర్ధాన్ తెగ అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు అందించేలా కృషి చేయాలన్నారు. అలాగే హీరాసుక్కా జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని విన్నవించారు. ఆయన వెంట పుర్క జంగురావు, ఇచ్చోడ మార్కెట్ డైరెక్టర్ నాగేశ్వర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సిడాం ఉత్తమ్, కేశవ్, గణేశ్, సుభాష్, నాగనాథ్, గంగాసాగర్, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్‌పై ప్రావీణ్యం పెంచుకోవాలి

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



**ఉట్నూర్, మార్చి 25 (ప్రభాత సమాచారం)**
ఆంగ్లభాషపై విద్యార్థులు ప్రావీణ్యం పెంచుకుని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. మంగళవారం ఉట్నూర్ పీఎంఆర్సీ సమావేశ మందిరంలో స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు బోస్ సంస్థ అందిస్తున్న సేవలతో సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. వేసవి సెలవుల్లోను విద్యార్థులకు వివిధ అంశాల్లో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఏసీఎం జగన్ మాట్లాడుతూ విద్యార్థి తలరాతను మార్చేది ఉపాధ్యాయులే అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక, ఆంగ్ల నాటికలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన వారికి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఏసీఎంవోలు ఉదవ్, రాథోడ్ శివాజీ, క్రీడల అధికారి పార్థసారథి, దేవ్రావు, బోస్ సంస్థ నిర్వాహకులు రోమిల, నిక్షిత పాల్గొన్నారు.